ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సాధారణ పరిపాలన (కార్యాలయనిర్వహణ.I) శాఖ

ప్రకటన. సంఖ్య. GAD01-OPOM0VEHL/3/2018-OM-I తేది:28.11.2018

సాధారణ పరిపాలన (కార్యాలయ నిర్వహణ.I) శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నకు జి.ఓ.ఎంఎస్.నం.87, ఆర్థిక (హెచ్ఆర్.VI) శాఖ, తేది.01.06.2017 లో క్రింద పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అద్దె ప్రాతిపదికన వాహనము (కారు) సమకూర్చుటకు గాను ఎంపానెల్మెంట్ తయారు చేయుటకు నమోదు (రిజిస్టర్డ్) కాబడిన సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

| క్ర.సంఖ్య. | వాహనం విలువ | అద్దె వివరాలు |
|---|---|---|
| 1 | రూ.15,00,000/- లకు పైబడి | రూ.60,000/- ప్రతి నెలకు (2500 కిలోమీటర్లు పై మరియు పైన రూ.15/- ప్రతి కిలోమీటరుకు) |
| 2 | రూ.10,00,000/- నుంచి రూ.15,00,000/- | రూ.45,000/- ప్రతి నెలకు )2500 కిలోమీటర్లు పై మరియు పైన రూ.12ప్రతి -/ కిలోమీటరుకు,విస్తృతంగా పర్యటించే అధికారుల కోసం ( |
| 3 | రూ.10,00,000/- ల కంటే తక్కువ | రూ.35,000/- ప్రతి నెలకు )2500 కిలోమీటర్లు పై మరియు పైన రూ.12ప్రతి -/ కిలోమీటరుకు,విస్తృతంగా పర్యటించే అధికారుల కోసం ( |

**నియమ నిబంధనలు: -**

ఏ) టాక్సీగా రిజిస్టర్ చేయబడిన ప్రైవేటు వాహనాలు ప్రభుత్వ అధికార బాధ్యత కోసం నియమించబడతాయి.

బి) ప్రభుత్వ విధికి నియమించబడే వాహనం యొక్క యజమాని ప్రతి 6 నెలలకు కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ ను విధిగా సమర్పించాలి.

సి) ప్రభుత్వ విధికి నియమించబడే వాహనం యొక్క యజమాని అనుమతి, పిట్నెస్ సర్టిఫికేట్, భీమా, పన్ను మొదలైనవి వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలను విధిగా సమర్పించాలి.

డి) ప్రభుత్వ బాధ్యత కోసం నియమించబడే వాహనం యొక్క యజమాని డ్రైవర్ యొక్క వృత్తిపరమైన డ్రైవింగ్ లైసెన్సు బ్యాడ్జి తో పాటు గా విధిగా సమర్పించాలి.

ఈ) ఏజన్సీలు 06.12.2018 న లేదా ముందుగా తమ దరఖాస్తులను,సంయుక్త కార్యదర్శి (సాధారణ), సాధారణ పరిపాలన శాఖ, కింది అంతస్తు, భవనం నం.1, తాత్కాలిక ప్రభుత్వ సముదాయము, వెలగపూడి, గుంటూర్ జిల్లా వారికి సమర్పించాలి.

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)